ప్రజాశక్తి
శుక్రవారం 4 ఆగస్టు 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

ఆగస్టు బిల్లుల్లోనూ విద్యుత్ బాదుడు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- ఇంటింటికీ తిరిగి భారాలపై ప్రచారం
- మరో పోరాటానికి పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : ఆగస్టు బిల్లులలోనూ విద్యుత్ బాదుడు కొనసాగిందని, వినియోగదారులపై మూడు రకాల సర్దు"పోట్లు" వేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ కస్తూరిబాయిపేటలో సిపిఎం నేతలు ఇంటింటికి తిరిగి తాజాగా వచ్చిన విద్యుత్ బిల్లులను పరిశీలించారు. విద్యుత్ భారాలపై సిపిఎం ఇంటింటి ప్రచారం చేశారు. విద్యుత్ భారాలను, సంస్కరణల ప్రమాదాన్ని ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వై.సుబ్బారావు, బి.లక్ష్మణ, కె.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజలు చైతన్యంతో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని, కేంద్ర విద్యుత్ చట్ట సవరణలు, విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేయాలను డిమాండ్ చేశారు. జూలైలో సర్దుబాటు (మిగతా 6లో)

కస్తూరిబాయి పేటలో బిల్లులను పరిశీలింఇచ నిరసన తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు తదితరులు

విద్యుత్ బిల్లులు, భారాల పరిశీలన వివరాలు

కస్తూరిబాయి పేట,10 చ.గ. దేవాలయం

సర్వీస్ నంబర్	: 6424355081477
పేరు	: గంగాధరరావు
యూనిట్లు	: 27
ఛార్జీలు	: రూ.145
మొత్తం బిల్లు	: రూ.606
ఫిక్స్డ్ ఛార్జీలు	: రూ.75
కస్టమర్ ఛార్జీలు	: రూ.30
విద్యుత్ సుంకం	: రూ.27
ట్రూ అప్ ఛార్జీలు	: రూ.31
సర్దుబాటు-2021	: రూ.10
సర్దుబాటు-23 జూన్	: రూ.9
సగటు, యూనిట్ ఛార్జీలు 606/27	: రూ.12.11
అదనపు ఛార్జీలు (327-145)	: రూ.182
కనీస ఛార్జీలపై ఇవి అధికం	: 125 శాతం

క్షౌరశాల (బార్బర్ షాప్)

కస్తూరిబాయిపేట, పుష్ప హోటల్ వద్ద

వత్తిదారుని పేరు	: సైదులు
భవన యజమాని పేరు	:ఎన్.మల్లయ్య
సర్వీసు నంబరు	: 642435042368
విద్యుత్ వినియోగం	: 75 యూనిట్లు
విద్యుత్ కనీస ఛార్జీలు	: రూ.461
మొత్తం బిల్లు	: రూ.932
వీటిలో అదనపు ఛార్జీలు (932-461)	: రూ.471 (102 శాతం)
ఫిక్స్డ్ ఛార్జీలు	: రూ.225
కస్టమర్ ఛార్జీలు	: రూ.40
విద్యుత్ సుంకం	: రూ.75
ట్రూ అప్ ఛార్జీలు	: రూ.54
సర్దుబాటు ఛార్జీలు (2021)	: రూ.34
జూన్ సర్దుబాటు ఛార్జీలు	: రూ.43
సగటు ఒక యూనిట్‌కు పడిన రేటు	:రూ.12.42 (932/75)

బార్బర్ షాపులకు, లాండ్రీలకు ఉచిత విద్యుత్ అందించాలి. కానీ ఒక నెల కూడా రాయితీ ఇవ్వలేదు. కమర్షియల్ క్యాటగిరిలో బిల్లులు వసూలు చేస్తున్నారు. యూనిట్‌కు విద్యుత్ సుంకం ఆరు పైసల నుండి 100 పైసలకు పెంచారు. 75 యూనిట్లకు ఫిక్స్డ్ ఛార్జీలు రూ.225, యూనిట్‌కు సగటున రూ.3 వరకు ఫిక్స్డ్ ఛార్జీలు పడ్డాయి.

ఎన్.మల్లయ్య బిల్లు (పక్కన)

అన్నే అరుణ కుమారి వర్ధంతి సందర్భంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్న సిపిఎం శ్రేణులు

ఆదర్శ భావాలకు అరుణకుమారి నిదర్శనం

సిపిఎం కృష్ణాజిల్లా నేతలు ఆర్.రఘు, వై.నరసింహారావు

ప్రజాశక్తి - ఉయ్యూరు

అన్నే అరుణకుమారి ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు అన్నారు. సిపిఎం, ఐద్వా సీనియర్ నాయకురాలు అన్నే అరుణకుమారి ప్రథమ వర్ధంతి సభ గురువారం ఉయ్యూరు మండలం కాటూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలను తూచా తప్పకుండా ఆచరిస్తూ పార్టీ నిర్మాణానికి కృషి చేశారని కొనియాడారు. కమ్యూనిస్టుపార్టీపై నిర్బంధం విధించినప్పటి నుండి అనేక పోరాటాల్లో అరుణమ్మ, సుబ్బారావు దంపతులు పాల్గొన్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలు ఏ సమయంలో ఇంటికి వచ్చినా ఆదరించి అన్నంపెట్టి ఆశ్రయం కల్పించేవారని కొనియాడారు. పార్టీకి ఎనలేని సేవ చేశారన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ఆదర్శ భావాలకు అరుణ కుమారి నిదర్శనంగా నిలిచారన్నారు. పార్టీ జిల్లా నాయకులు కె.శివ నాగేంద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా నేతలు, కార్యకర్తలు అరుణమ్మకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లర్పించారు. ఆదర్శమూర్తి అరుణమ్మకు జోహార్లర్పిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా "మొక్కలు నాటండి – కాలుష్యాన్ని నివారించండి" అన్న నినాదంతో 150 పండ్ల మొక్కలను కాటూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మాదల వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి, సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, తోట్లవల్లూరు మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, బి.కీర్తి, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకుల, సిఐటియు నాయకులు సజ్జా బాల గంగాధర్, ఎస్‌కె.ఇస్మాయిల్, ఎన్.గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.కొండబాబు, షేక్ ఖాసీం పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు మాదల వెంకటేశ్వరరావు, శివనాగేంద్రం తదితరులు

అభివృద్ధికి నోచని సంక్షేమ వసతి గృహాలు

- తొలి దశలో 11 ఎంపిక
- ఇంకా విడుదలకాని నిధులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

నాడు నేడు కింద సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఆధునీకరణ, మెరుగైన వసతుల కల్పనలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు నేడులో భాగంగా దశల వారీగా వసతి గృహాలను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి విడత కింద ఎన్టీఆర్ జిల్లాలో 11 వసతి గృహాలను ఎంపిక చేశారు. వీటిలో వత్సవాయి, గంపలగూడెంలోని బాలుర వసతి గృహాలు, మైలవరం, తిరువూరు, నున్నలోని బాలికల వసతి గృహాలు, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ కస్తూరిబాయిపేట బాలికలు, బాలుర వసతి గృహాలను ఈ జాబితాలో చేర్చారు. కానీ వాటికి నిధులు కేటాయించడంగానీ, పనులు చేపట్టడంగానీ చేయలేదు. నాడు నేడు రెండో దశలోనూ వాటికి అవకాశం కల్పించ లేదు. దీంతో అవి మౌలిక వసతులకు దూరంగానే ఉండి పోయాయి. సుమారు 90 శాతం వసతి గృహాల్లో ఇప్పటికీ సురక్షిత తాగునీటి వసతి లేవని చెబుతున్నారు. ఇక మరుగు దొడ్లు, స్నానపు గదుల సమస్యల సంగతి సరేసరి.

మెరుగు పడిన అడ్మిషన్లు

జిల్లాలో మొత్తం 38 సాంఘిక సంక్షేమ వసతి గృహాలున్నాయి. వీటిల్లో దాదాపు 35 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాల్లో గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలు కొంత మెరుగుపడ్డాయి. దాదాపు 201 మంది విద్యార్థులు అధికంగా ప్రవేశాలు పొందారు. 2021–22లో 1863 మంది ప్రవేశాలు పొందగా, 2022–23లో ఆ సంఖ్య రెండు వేలు దాటింది. ఇప్పటి వరకు 2064 మంది అడ్మిషన్లు పొందారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలి : డిఆర్ఒ మోహన్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ : వసతి గృహ సంక్షేమ అధికారులు సక్రమంగా బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ అన్నారు. నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం ఆయన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, సంక్షేమ వసతి గృహ, సహాయ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోహన్ కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విద్యార్థులను చేర్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. వసతి గృహాలపై ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవన్నారు. ఈ ఏడాదైనా మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. స్థానికంగానే నివాసం ఉంటూ (మిగతా 6లో)

మాట్లాడుతున్న డిఆర్ఒ మోహన్‌కుమార్

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శ్రీలక్ష్మి, స్విప్నిల్ దినకర్

అంబేద్కర్ విగ్రహ నిర్మాణం 95 శాతం పూర్తి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని స్వరాజ్ మైదానంలో చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతి వనం పనులను గురువారం మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ విగ్రహ నిర్మాణ పనులు ఇప్పటికే 95 శాతం పూర్తయ్యాయన్నారు. సుమారు రూ.400 కోట్లతో నిర్మిస్తున్న దీని నిర్మాణ పనుల్లో 500 మందికి పైగా కూలీలు పాల్గొంటుఉన్నారని తెలిపారు. 518 టన్నుల స్టీలు, బ్రాంజ్‌ను నిర్మాణంలో వాడుతున్నామన్నారు. అంబేద్కర్ జీవితంలోని ప్రతి సంఘటనను ప్రదర్శించే విధంగా ఆధునిక ఏసి థియేటర్, మ్యూజియం, లైబ్రరీలను, విగ్రహం చుట్టూ నీటి కొలనులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగుతోందన్నారు. విగ్రహ నిర్మాణ పనుల పరిశీలనలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనిల్ కుమార్, మేనేజర్ కె.కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లారీని వెంటాడిన పోలీసులు

పోలీసు వాహనాన్ని ఢీకొంటూ వెళ్తున్న లారీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం
ఇబ్రహీంపట్నం పోలీసులు ఓ లారీ కంటైనర్ పట్టుకోవడానికి చేసిన ఛేజింగ్‌తో పోలీస్ వాహనం ప్రమాదానికి గురైంది. విజయవాడలో లారీ కంటైనర్ ఆపకుండా వెళ్తుందన్న సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు కంటైనర్‌ని ఆపడానికి ప్రయత్నించారు. ఇబ్రహీంపట్నంలో కూడా కంటైనర్ ఆపకుండా వెళ్లడంతో పోలీస్ వాహనంలో చేజింగ్ మొదలుపెట్టారు. ఈ క్రమంలో పోలీస్ వాహనాన్ని ఢీకొట్టి కంటైనర్ వేగంగా వెళ్లిపోవడంతో పోలీస్ వాహనం దెబ్బతింది. దీంతో ఇబ్రహీంపట్నం సీఐ పి.శ్రీను మైలవరం సీఐ మోహన్‌రెడ్డి, జి.కొండూరు ఎస్ఐ ధర్మరాజుకి సమాచారమివ్వగా జి.కొండూరు వై.జంక్షన్ వద్ద మినీ ట్యాంకర్‌ని అడ్డుపెట్టి కంటైనర్‌ను ఆపడానికి ప్రయత్నించారు. అయినప్పటికి మినీ ట్యాంకర్‌ని కూడా ఢీకొట్టి లారీ కంటైనర్ మైలవరం వెళుతుండటంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. జి.కొండూరులో వై జంక్షన్ వద్ద ఓ లారీ, మినీ ట్యాంకర్‌ను రోడ్డుకు అడ్డంగా పెట్టినప్పటికీ ఆగకుండా వెళ్లిపోయాడు. జి.కొండూరు మండలంలోని చెవుటూరు వద్దకు వచ్చేసరికి వెనుక జి.కొండూరు ఎస్ఐ వాహనం, ఎదురు మైలవరం సీఐ వాహనం వస్తుండడంతో లారీని ఆపి సమీప పొలాల్లో గుండా రిజర్వ్ ఫారెస్ట్ వైపు లారీడ్రైవర్, క్లీనర్ పరుగెత్తారు. ఎట్టకేలకు పోలీసులు వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ అకీబ్, క్లీనర్ కళాసిగా తెలుస్తుంది. గూడ్స్ కంటైనర్ ఖాళీగా ఉన్నట్లు కనిపిస్తోంది. వీరు ఎక్కడో రోడ్డు ప్రమాదానికి కారకులై లారీని నిలపకుండా వెళ్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. కంటైనర్‌ను స్వాధీనం చేసుకుని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

9న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 9న కార్మిక ఉద్యోగ సంఘాలు చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరువూరు

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నిరంకుశత్వ, అణిచివేత పాలన 2024లో రాకుండా చేసి దేశాన్ని కాపాడుకోవడానికి ఈ మహాధర్నాను అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాలు విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్య దర్శి బి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించండి : ఎఇ

ప్రజాశక్తి మైలవరం: మండలంలోని పలు అభివద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, పనులు వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఎఇ రమణ కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎఇ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రహదారులు, శ్మశాన వాటిక అభివద్ధి, కల్వర్టు అప్రోచ్ నిర్మాణాలు ప్రహరీ గోడల నిర్మాణాల తదితర పనుల నిమిత్తం నిధులు మంజూరరయ్యాయన్నారు. గ్రామ సర్పంచ్లు అందరూ పనులు త్వరితగతిన చేసేందుకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అనుములంకకు మంచినీరు సరఫరా చేయాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: అనుములంకలో రోజురోజుకు పెరిగిపోతున్న కిడ్నీ రోగుల సంఖ్యను తగిన సౌకర్యాలు కల్పించి

నిరోధించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ పేర్కొన్నారు. గురువారం తన బృందంతో గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో కిడ్నీ రోగులు కళ్యాణ్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. 55 మంది కిడ్నీ పేషెంట్లు ఉన్నారని ఇప్పటికే 15 మంది డయాలసిస్ స్థాయిలో ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. గ్రామంలో ఇప్పటికే 25 మంది కిడ్నీ వ్యాధితో మత్యువాత పడ్డట్లు వెల్లడైందని, ఈ వ్యాధి నివారణకు రక్షిత మంచినీటిని గ్రామానికి సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలంలోని లింగాలపాడు గ్రామానికి నిడుముక్కల శ్రీనివాసరావు (38) బుధవారం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ గురువారం భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తక్షణ సాయంగా కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-వత్సవాయి: చదువులో ప్రతిభ కనబరిచిన అనాధ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు కర్లపాటి చారిటబుల్

ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మాచినేని పాలెంకు చెందిన చందన, గోపీచంద్‌కు రెండు వేల రూపాయలను పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు, యు.ప్రసాద్ విజ్ఞప్తి మేరకు యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, బసవ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు : కొక్కిలిగడ్డ

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలను పొందవచ్చు అని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గురువారం ఆయిల్ ఫామ్ సాగు మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేతో పాటు ఉద్యానవల్ల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ప్రతి రైతుకు హెక్టార్‌కు నాలుగు సంవత్సరాలకు 71 వేల రూపాయలను ప్రభుత్వ రాయితీ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సుజాత, మండల తహసిల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్, ఉద్యానవన శాఖ అధికారి బి నరేంద్ర, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి. జెడ్పిటిసి భూక్య గనియ, సర్పంచ్ జూపల్లి రాజేష్, జీళ్ల కుంట సర్పంచ్ ధారావతు బద్దు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : రక్షణనిధి

ప్రజాశక్తి-తిరువూరు: పేద ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పాలన దిగ్విజయంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. తిరువూరులోని తన కార్యాల యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గ వ్యాప్తంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎదురైన ప్రతి సమస్యను గుర్తించామని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నెలరోజుల పాటు నిర్వహించిన జగన న్న సురక్ష కార్యక్రమం ద్వారా విసన్నపేట, గం పలగూడెం, ఏ.కొండూరు, తిరువూరు అర్బ న్, రూరల్ లలో మొత్తం వివిధరకాలకు 61,886 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గతం కస్తూరిబాయి, వైస్ చైర్మన్ వెలుగోటి విజయలక్ష్మి, జడ్పీటీ సీలు రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి వైసీపీ నాయకులు కాలసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుమలగిరికి బస్సు నడపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
మండలంలోని తిరుమల నుండి జగ్గయ్యపేట కు బస్సు నడపాలని కోరుతూ గురువారం ఆర్టిసి డిపో మేనేజర్కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, జగ్గయ్యపేట మండల కార్యదర్శి ఎస్.ప్రణయ్ తేజ ఎం.రాజు మాట్లాడుతూ జగ్గయ్యపేట మండల పరిధిలో ఉన్న తిరుమలగిరి కి ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సుమారుగా 50 మంది పైగా పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు రోజువారీగా వెళ్లాలంటే ఆటోలో వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యార్థులకు బడి బస్సు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఆర్టీసీ అధికారులు జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి కి తక్షణమే బడే బస్సు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరారు. లేని పక్షంలో విద్యార్థులును, తల్లిదండ్రులు కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, వెంకట్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు: స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎ.కొండూరు రెవెన్యూ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి కష్టనష్టాలకోర్చి మధ్యాహ్న భోజన కార్మికులు పని చేస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు కావడం లేదని అన్నారు. బిల్లులు, ఇచ్చే అరకొర వేతనం నెలనెలా ఇవ్వడం లేదన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తాసిల్దారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొండబాబు, బాయమ్మ, దుర్గ, కే నాగమణి, టి రాధమ్మ, జయమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ గురువారం కంచికచర్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్ సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి చదువు యొక్క ప్రాధాన్యత తెలిపారు. సమాజంలో ఏ విధంగా మెలగాలి విద్యార్థుల భవిష్యత్తు ఏ విధంగా మలుచుకోవాలి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉపాధ్యాయుల భాగస్వామ్యం సొసైటీ భాగస్వామ్యం గురించి అవగాహన కల్పించారు.

మండల విద్యాశాఖ అధికారి బి బాలాజీ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇప్పటి నుండే 600 మార్కులకు 600 సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు వైసిపికి చెంపపెట్టు : దేవదత్తు

ప్రజాశక్తి-తిరువూరు
రాజధాని అమరావతి నాశనమే ప్రధాన ఏజెండాగా పరిపాలన సాగిస్తున్న జగన్మోప న్‌రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టులాంటిదని తెలుగుదేశం పార్టీ తిరువూ రు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు అన్నారు. ఎ.కొండూరు మండలం కంభం పాడులో మహాశక్తి మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించిన దేవదత్తు గురువారం సాయంత్రం తిరువూరు తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశ నిర్వ హించారు. హైకోర్టు ఆర్ 5 జోన్ లో ఇళ్ళ నిర్మాణాలపై స్టే విధించటాన్ని టిడిపి స్వాగ తిస్తుందన్నారు. పేదలను మభ్య పెట్టేందుకే ఆర్ ఫైవ్ జోన్‌లో ఇళ్ల స్థలాలు డ్రామా ఆడు తున్నారనే విషయాన్ని తెలుగుదేశం ఎప్పటి నుండో చెబుతుందని అయన గుర్తుచేశారు. ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి ఆర్భాటం గా ఖర్చుపెట్టిన కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని జగన్మోహన్ రెడ్డి నుండే వసూలు చేయాలని అయన డిమాండ్ చేశారు.

తిరుపతమ్మ ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న సత్యనారాయణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద సుమారు 13 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివద్ధి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవదాయ-ధర్మాదాయ శాఖ కమిషనర్ యస్.సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనార్ధం పెనుగంచిప్రోలు వచ్చిన ఆయన ఆలయ పరిధిలో జరుగుతున్న నిర్మాణపు పనులను పరిశీలించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, అభివద్ధి విషయాల్లో అశ్రద్ధ వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పలు అభివద్ధి అంశాలపై ఆయనకు వివరించారు. అంతకుముందు ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె.రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఈఈ టి.వైకుంతరావు, ఎఇ రాజు పాల్గొన్నారు.

పామాయిల్ పెంపకానికి ముందుకు రావాలి

● ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్

మాట్లాడుతున్న ఇంచార్జ్ కలెక్టర్ అపరాజిత సింగ్

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్) : జిల్లాలో ఆయిల్ పామ్ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పిలుపునిచ్చారు. గురువారం బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు పాలడుగు సత్యనారాయణ పొలంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు అక్కడే సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించి దాని పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్ తదితర వివరాలను సంబంధిత రైతు పాలడుగు రమేష్ చంద్రను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో 150 హెక్టార్లలో ఆయిల్ పామ్ తోటల పెంపక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వేలేరు గ్రామంలోనే 125 హెక్టార్లలో తోటల పెంపక కార్యక్రమం ప్రారంభించుకోవడం గొప్ప విషయమన్నారు. రైతు రమేష్ చంద్ర తన తాతల కాలం నుండి వ్యవసాయాన్ని వారసత్వంగా కొనసాగిస్తూ వివిధ రకాల పంటలను పండించడం అభినందనీయమన్నారు. ఆయిల్ పామ్ తోటల సాగు సాగు కోసం ప్రభుత్వం అన్ని విధాల రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.ఆయిల్ పామ్ తోటలను సూక్ష్మ సేద్యం కింద చేపట్టేందు కోసం ప్రభుత్వం 29వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. అలాగే ఎరువులు ఇన్పుట్ సబ్సిడీ కింద మరో 20 వేల రూపాయలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, విజయవాడ ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం డిడి ధర్మజా, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు హరిచంద్ర, చందు జోసెఫ్ అభ్యుదయ రైతులు శర్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

టిడిపి నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం : వైసిపి

ప్రజాశక్తి-గుడివాడ : జగనన్న ఇల్లు నిర్మించేందుకు రెండు సంవత్సరాల క్రితం 170 ఎకరాల్లో 7వేల మందికి ఇల్లు నిర్మించుకునేందుకు పట్టాలు ఇస్తే ఇప్పటికే సుమారు 3వేల మంది ఇల్లు నిర్మించుకున్నారని, టిడిపి నాయకులకు అవి కనబడడం లేదా అని వైసిపి రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు గొర్ల శ్రీను, మాట్ట జాన్విక్టర్లతో కలసి దుక్కిపాటి మాట్లాడుతూ కొడాలి నాని ముందు చూపు వల్లే జగనన్న కాలనీలో 7వేల మందికి ఇల్లు నిర్మించుకునేందుకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించేలా మట్టి దోపిడి జరిగిందని చెప్పడం హస్యాస్పందంగా ఉందన్నారు. టిడ్కో గృహాల వద్ద 4కోట్లు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు చింతల భాస్కర్, తోట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి నివారణకు బ్లీచింగ్

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో గ్రామంలో ప్రజలకు ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ గురువారం చర్యలు చేపట్టింది. చల్లపల్లి మండల పరిధిలోని వెలువోలు, యార్లగడ్డ గ్రామాలలో ప్రధాన రహదారులతోపాటు పలు కాలనీల్లో పంచాయతీ సిబ్బందిచే బ్లీచింగ్ చల్లించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు. పంచాయతీ సర్పంచులు యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి కొండ వీటి మహేష్ పర్యవేక్షణలో ఈపారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వకుంటే కలెక్టరేట్ ముట్టడి : రావి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ : వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ ఎంఎల్ఎ రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 8రోజుల క్రితం గుడివాడ నియోజకవర్గంలో 45వేల ఎకరాలు నీటిలో మునిగిపోయాయన్నారు. దీనికి ప్రధాన కారణం ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల పనితీరు దారుణంగా ఉందని, పట్టించుకోవలసిన జిల్లా కలెక్టర్ పట్టించుకోకపోవడం వల్లే రైతులకు ఇంత నష్టం జరిగిందన్నారు. కాల్వలు, కెనాల్స్ను వేసవిలోనే మరమ్మతులు చేయాలని కానీ నేటి వరకు టెండర్లు తుది దశకు కూడా రాలేదన్నారు. ఈ నెల 15లోపు టెండర్లు పుర్తిచేయాలని కలెక్టర్ చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఐదు రోజులో నష్టపోయిన రైతుకు వెంటనే రూ.15వేలు నష్టపరిహారం ఇవ్వాలని లేనిపక్షంలో గుడివాడ నియోజవర్గంలోని రైతులతో కలసి, ఆర్డివో, కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, వాసే మురళీ, జిల్లా ఉపాధ్యక్షుడు యలమంచిలి సతీష్, మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు పోలాసీ ఉమా పాల్గొన్నారు.

పఠాన్ చెరువు ఎంఎల్ఎకు వంశీ పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం : తెలంగాణ రాష్ట్రంలోని పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రైవేట్ హాస్పిటల్ లో కామెర్లకు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గత నెల 27న మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గన్నవరం వంశీ బుధవారం మహిపాల్రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా పనిచేయడంతో పాటు స్టూడెంట్స్ ఉద్యమంలో ముందుండి పనిచేసేవారని వంశీ గుర్తు చేశారు. అటువంటి యువ నాయకుడు లేకపోవడం పార్టీ కి, విష్ణువర్ధన్ రెడ్డికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కలక్టరేట్లో పాము కలకలం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్ఐసి విభాగంలో గురు వారం విష సర్పం కలకలం సృష్టించింది. దీంతో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు భయం దోళనకు గురయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ వెనుక ఉన్న పొదల్లో నుండి కిటికీ ఎక్కి ఎన్ఐసి ఛాంబర్లోకి రావడంతో అప్పటికే విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులు అందరు ఒక్కసారిగా బయటకి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.దీంతో స్పందించిన అధికారులు పాములు పట్టే వ్యక్తిని పంపించడం తో అతను వచ్చి పామును పెట్టుకోవడంతో ఉద్యోగులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

టమాటా 'డబుల్ సెంచరీ'

ప్రజాశక్తి-గన్నవరం : కూరగాయ ధరలు మండుతున్నాయి. టమాట కేజీ 200 పైబడి అమ్ముతుంది. సబ్జీడీ ధరలకు కేజీ 50 రూపాయల చొప్పున రైతు బజార్లో ఐదు రోజులు అమ్మి తర్వాత దుకాణం సర్దేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూరగాయ తోటలు దెబ్బ తినడంతో వాటి ధరలు భరితంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. గన్నవరం మండలంలో బీర, టమాట, దోస బెండ,దొండ తోటలను వేసేవారు. గత ఏడాది వాటి ధరలు పతన అవడంతో టోటల్ వేసిన రైతులు నష్టపోయారు. దీంతో ఈ ఏడాది తోటలు వేద్దామనుకుని రైతులు వెనుకాడారు. కానీ బీర తోటలు వేసే కాపుకు వచ్చిన సమయంలో వర్షాలు పడడంతో తోటలన్నీ దెబ్బతిన్నాయి.బెండ తోటలు దెబ్బతిన్నాయి. దొండకాయ మాత్రం కాపు కాస్తుంది. అయితే రైతు ధర కేజీ 5 రూపాయల నుంచి పది రూపాయలు లోపు మాత్రమే ఉంటుంది. మార్కెట్లోకి వెళ్లేపాటికి కేజీ 50 రూపాయలు అమ్ముతున్నారు. హనుమాన్ జంక్షన్ విజయవాడ పరిసరాల నుంచి వంకాయ బెండకాయ పంటలను దిగుమతి చేసుకుంటున్నారు. వంకాయ కేజీ 60 రూపాయలు, బెండకాయ కేజీ 50 రూపాయలు, దోసకాయ కేజీ 60 రూపాయలు, నాటు చిక్కుడుకాయ కేజీ ?100, గోరు చిక్కుడుకాయ కేజీ 60 రూపాయలు,మిర్చి కేజీ 150 రూపాయలు,అల్లం కేజీ 250 రూపాయలు, బంగాళదుంపలు కేజీ 60 రూపాయలు ధరలు పలుకుతున్నాయి. ఈ ధరలతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. అధిక రేట్ల బెట్టి కొనుగోలు చేసినా కూరగాయలు ఒక రోజుకు మించి ఉండడం లేదని రెండో రోజు కుళ్ళిపోతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. అధికంగా పురుగు మందులు వినియోగించడం వల్ల కూరగాయల్లో నాణ్యత దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అధికంగా పెరిగిన ధరలతో వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. టమాటాలు కేజీ 120 రూపాయలకు కొనుగోలు చేసి తీసుకు వచ్చిన అమ్మకానికి వచ్చేసరికి సగంపోతున్నాయని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వ్యాపారులు తెలిపారు. ఏదేమైనా ప్రభుత్వం రైతు బజార్ల ద్వారా కూరగాయలను తక్కువ రేట్లకు విక్రయించి ఆదుకోవాలని పేదలు కోరుతున్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి గ్రామ పరిధిలో మహిళపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడైన నున్న శోభనాద్రీశ్వరరావుపై నేరం రుజువు కావడంతో అతనికి 18 నెలల జైలు శిక్ష, 6వేల రూపాయల జరిమానా విధిస్తూ గన్నవరం న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. ముద్దాయిని జైలుకు తరలించారు.

ముగిసిన 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-గన్నవరం : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం చరిత్ర సృష్టించిందని గన్నవరం మండల సచివాలయ కన్వీనర్ క్రైలె శివకుమార్ తెలిపారు. గన్నవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ జులై 1 నుంచి 31వ వరకు 30 రోజులు పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. అర్హులైవ్వరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందకుండా మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రజలకు అవసరమైన సేవలు అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో మండల స్థాయి అధికారులు శిబిరాలు నిర్వహించి అక్కడికక్కడే ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందించారని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు, కన్వీనర్ పడమట సురేష్,నీలం బాలు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, సచివాలయ కన్వీనర్ జలసూత్రం రామ్మోహన్, మాజీ జిల్లా కోఆప్షన్ కలాం, సర్పంచ్లు నల్లూరి వెంకటేశ్వరరావు, కంచర్ల చిన్న పాల్గొన్నారు.

చల్లపల్లిలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రయోజనకరంగా నిలుస్తోందని వైద్యాధికారి కే.విజయరావు అన్నారు. గురువారం చల్లపల్లి గ్రామ సచివాలయం-3 పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచం లో ఉంటూ గహలకే పరిమితమై వైద్య సదుపాయం లేని వారికి కూడా ఇళ్లకు వెళ్లి వైద్యం అందిస్తారని తెలిపారు. హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటరులో వైద్య పరీక్షలు చేశారు. మంచానికి పరిమితమైన వారి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో పురిటిగడ్డ పీ.హెచ్.సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : ఏ.పి.కోపరేటివ్ బ్యాంక్ డైమండ్ జూబ్లీ సెలెబ్రేషన్స్ కార్యక్రమానికి రాష్ట్ర సిఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఏ కన్వెన్షన్ ఫంక్షన్ హాలు వద్ద ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని గురువారం పర్యవేక్షించి, ఫంక్షన్ హాలు, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రము ఖులకు , ప్రజలకు లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తలెత్త కుండా బందోబస్తు ఏర్పాట్లలో అలసత్వం ప్రదర్శించరాదని డిసిపి అన్నారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు , సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో పాటు, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి విశాల్ గున్ని మాట్లాడుతూ ఏ కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న ఏ.పి.కోపరేటివ్ బ్యాంక్ డైమండ్ జూబ్లీ సెలెబ్రేషన్స్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా వస్తున్నారని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, ఎబిటిఎస్ ఉదయరాణి, బి.రామకృష్ణ, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఏ.డి.సి.పి.లు సి.హెచ్.లక్ష్మీపతి , డి.ప్రసాద్ పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు : మేయర్

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: సామాజిక సమస్యగా తయారైన వీధి కుక్కల నియంత్రణకు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని రూపొందించుకొని, తద్వారా ముందుకు సాగాలని పలువురు కార్పొరేటర్లు, అధికారులు నిర్ణయించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైసిపి, టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు వెంకటసత్యనారాయణ, నెల్లిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు, జీవకారుణ్య సంఘం సభ్యులతో గురువారం స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సమావేశం జరిగింది. వీధి కుక్కల నియంత్రణకు ఆచరణాత్మకమైన ప్రణాళిక ఉండాలని సమావేశంలో పలువురు సభ్యులు సూచించారు. వీధి కుక్కల నియంత్రణపై ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కోరారు. నిధులు, సిబ్బంది సంఖ్య పెంపు, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఎబిసి) ఆపరేషన్లు, యాంటిరాబిస్ వ్యాక్సిన్ (ఎఆర్‌వి) విస్తృత స్థాయిలో నిర్వహించాలని సమావేశంలో సభ్యులు సూచించారు. ప్రధానంగా వీధి కుక్కల నియంత్రణకు చిత్తశుద్ధితో వివిధ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు , యాంటిరాబిస్ వ్యాక్సిన్ డివిజన్లలో నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించారు. సభ్యులు, అధికారులు, ఆయా సంస్థల నుంచి వచ్చిన సూచనలన్నీ పరిగణనలోకి తీసుకొని వీధి కుక్కల నియంత్రణకు ఒక పటిష్టమైన కార్యాచరణ ద్వారా ముందుకు సాగాలని మేయర్, కమిషనర్ పేర్కొన్నారు. వీధి కుక్కల సమస్యను విఎంసి అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు 1800 425 2000, 8181960909 సంప్రదించాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బి జానారెడ్డి, ఎస్ పూర్ణచంద్రరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, పి నరసకుమారి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, విఎఎస్ డాక్టర్ ఎ రవిచంద్ పాల్గొన్నారు.

రోటరాక్ట్ క్లబ్ సేవల్ని అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని రోటరాక్ట్ క్లబ్ 14వ ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం కళాశాలలో గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ప్రసాద్ చేతుల మీదుగా కళాశాల సెక్రటరీ పి లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ, రోటరీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ పి నరేష్, సాదు వి.ఆర్.ప్రసాద్, జగదీష్, డిఆర్‌ఆర్ భాను పూజిత్‌ల సమక్షంలో రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ పిఎస్‌సిఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ 14వ ప్రెసిడెంట్‌గా కె.సాకేత్, సెక్రటరీగా ఉమామహేశ్వరితో పాటు 25 మందితో కూడిన రోటరాక్ట్ క్లబ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. 13వ ప్రెసిడెంట్‌గా చేసిన జె నరేష్ గత సంవత్సరంలో చేసిన వివిధ సేవా కార్యక్రమాలను, పొందిన అవార్డులను గూర్చి వివరిస్తూ, ఇంకా రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యక్రమాలను వివరించారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రం పుట్టినరోజు సందర్భంగా గురువారం నరేంద్ర దంపతులు సాయిబాబా గుడి వద్ద 30 మంది అనాథ వద్ధులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు, కొత్త పురుషోత్తం, చిన్నం సీతారామకష్ణ ప్రసాద్, కొత్త సురేష్ కుమార్, కొత్త రమేష్ పాల్గొన్నారు.

వేదాద్రి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీలను గురువారం నందిగామ దేవాలయాల తనిఖీదారు పి పణి కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి సి జయ ప్రకాష్ బాబు పర్యవేక్షణలో లెక్కించారు. 4 నెలల 6 రోజులుకు హుండీల ద్వారా రూ.31,72,576 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కెసిపి ప్రతినిధి రాంప్రసాద్ పాల్గొన్నారు.

చైర్మన్‌గా మహబూబ్ సుభాని

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఆలిండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల చైర్మన్ గా కొండపల్లికి చెందిన షేక్ మహబూబ్ సుభాని ఎన్నికయ్యారు. జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్ నియామకానికి సంబంధించిన నియామక పత్రాన్ని సుభానికి అందజేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మానవుల హక్కుల సంరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

బస్ పాసులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఉదయభాను స్వగహంలో బుధవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మంది పేద విద్యార్థులకు బస్ పాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి, విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను, నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మ పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: వావిలాల గ్రామంలో గర్భిణులు, బాలింతలకు అంగన్వాడి కార్య కర్తలు అనుబంధ ఆహారం ఇంటికి పంపిణి యొక్క ప్రాముఖ్యతపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజుగూడెం ఆరోగ్య కేంద్రం సంరక్షరాలు శారా, సర్పంచ్ అలవాల రాధ, ఎంపీటీసీ కంచపోగు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజు, డాక్టర్ నరసింహనాయిక్ పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపండి

కొండపల్లి వరద బాధితుల ఆవేదన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 21, 22 వార్డులోని ప్రజలు, అదే రోడ్డులో ఉన్న కళాశాల విద్యార్థులు వర్షపు నీరు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కృష్ణా నదికి భారీ వరద వచ్చినప్పుడు మాత్రమే ఈ ప్రాంతాలు నీట మునిగేవి. ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలకు సైతం మోకాళ్లలోతు నీళ్లు రావడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్పందన కార్యక్రమంలో సైతం ఇబ్బందులను తెలియజేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల నుంచి వర్షపు నీరు ఎటూ వెళ్లకుండా నిలబడిపోవడంతో కనీసం ఇళ్లల్లోకి వెళ్లాలన్నా కూడా ఇబ్బందులు పడుతున్నామని, తాగునీరు లేక ఇబ్బందులు గురవుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. డ్రైనేజీ సరిచేసి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వర్షపు నీరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రసాద్ నగర్, ఓల్డ్ ఆర్‌అండ్‌బి బాధితులకు సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ మద్దతుగా నిలిచారు. డ్రైనేజీ కాలువలు, వాల్స్ పగడ్బంధీగా ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 21, 22 వార్డుల్లో నీరు పోవడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నేడు చిన్నయ్యసూరి కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: బాల వ్యాకరణం ద్వారా తెలుగు భాషా అభ్యున్నతికి పునాది వేసి, నీతి చంద్రిక ద్వారా సమాజానికి నైతిక ప్రవర్తన ఎలా ఉండాలో తెలియజేసిన మహోన్నత పండితులు పరవస్తు చిన్నయ్య సూరి విగ్రహావిష్కరణ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని చిన్నయ్య సూరి సాహితీ పీఠం అధ్యక్ష కార్యదర్శులు టి శోభనాద్రి, ఎస్వీ. శేషగిరిరావులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే చిన్నయ్య సూరి సాహిత్యం- తెలుగు భాషా సదస్సు కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు. సాహితీ ప్రియులు, తెలుగు భాషా అభిమానులు పాల్గొని కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని కోరారు.

గొర్రెలు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి బషీర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం వైఎస్సార్ క్రాంతిపథం ద్వారా డ్వాక్రా మహిళలకు 33 యూనిట్లు గొర్రె పొట్టేళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళలకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి బండి మల్లికార్జునరావు, సర్పంచ్ వేల్పుల సునీత, కీసర సర్పంచ్ పేరం నర్సమ్మ, ఎంపిడిఓ బాలశంకర్, ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి, ఎపిఎం భాస్కరరావు, రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

కూలి పెంపు కోసం సమ్మెకు సిద్ధం కండి

ముఠా వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ముఠా కార్మికులు కూలి పెంపు కోసం ఈ నెల 10వ తేదీ నుండి పని బంద్ చేసి, సమ్మెకు సిద్ధమవ్వాలని ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు పిలుపు నిచ్చారు. వన్‌టౌన్‌లోని చిట్టూరి కాంప్లెక్స్ వద్ద ముఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. సీతారాములు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే కూలి రేట్లు గత ఒప్పంద కాలం గడిచి మూడు నెలలు దాటిందని, సాంప్రదాయం ప్రకారం కూలిరేట్ల పెంపుదలకు యజమానులు చర్చలకు పిలవాలని కోరుతూ కార్మిక సంఘాలు ఒక లేఖ రాసి నెల దాటిందన్నారు. అయినా యజమానుల్లో ఎటువంటి స్పందన లేకపోవడంతో సమ్మె అనివార్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, యూనియన్ నాయకులు ఈ.వి. నారాయణ, సంగమయ్య, సుబ్బారెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-చందర్లపాడు: చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం గ్రామానికి చెందిన మార్కపూడి మరియమ్మ (90) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించారు. మరియమ్మ భౌతికకాయాన్ని గురువారం ఆసా ఫౌండేషన్ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మరియమ్మ కుటుంబ సభ్యులకు రూ.4 వేలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ ఉలవలపూడి నతానియేలు, ప్రసాద్, రవి, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ మొండితోక ప్రభూజి తదితరులు పాల్గొన్నారు

నేడు వత్సవాయి మండల సమావేశం

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొలుసు రమాదేవి తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

చందర్లపాడులో...

ప్రజాశక్తి-చందర్లపాడు: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆధ్వర్యంలో చందర్లపాడు మెయిన్ సెంటర్లో గురువారం నిరసన తెలిపారు.అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనమోలు సైదులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న మణిపూర్ మారణహోమాన్ని ఆపాలని, బిజెపి అరాచకపు గుండాల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు తోట రామారావు, సిపియం కార్యదర్శి షేక్ హుస్సేన్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు గోపి నాయక్, హుస్సేన్,నాగేశ్వరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : మణిపూర్‌లో జరిగిన హింసకాండకు నిరసిస్తూ, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గురువారం విస్సన్నపేటలో శాంతియుతంగా సమైక్య భారీ ర్యాలీ నిర్వహించారు. సెయింట్ థెరీసా స్కూల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు హిందూ ముస్లింలు, క్రైస్తవులు, కులమతాలకు అతీతంగా భారీ ర్యాలీ జరిగింది. అనంతరం ప్రజాసంఘాల నేతలు, క్రైస్తవులు, సానుభూతిపరులు స్థానిక తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు మేకల జ్ఞానరత్నం, వినుకొండ రంగారావు, పులిబల్ల ఏడుకొండలు, పసుపులేటి కోటేశ్వరరావు, లక్కిపోగు వందన కుమార్ పాల్గొన్నారు.

విస్సన్నపేటలో...

మార్కెట్లోకి రెడ్‌మి 5జి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

దేశంలోనే అత్యుత్తమ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రెడ్‌మి 12 స్మార్ట్‌ఫోన్ 5జి ఫోన్‌ను నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని రెడ్‌మి షోరూమ్ నందు నూతన ఫోన్ల డిస్‌ప్లేను గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను ఆకట్టుకునే విధంగా అత్యాధునిక టెక్నాలజీతో నూతన ఫోన్‌ను తీసుకువచ్చారని తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్ 5 జిబి వేరియంట్ రూ.10,999, 6 జిబి వేరియంట్ రూ.12499, 8 జిబి రూ.14,999 ప్రత్యేక ఆఫర్లతో అందిస్తున్నామని తెలిపారు.

'హింసపై మహిళల పోరుయాత్ర' పోస్టర్ ఆవిష్కరణ

మచిలీపట్నంలో...

యనమలకుదురులో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో, మన రాష్ట్రంలోనూ మహిళలపై హింస రోజురోజుకి విపరీతంగా పెరుగుతుందని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న ఈ తరుణంలో హింసను అరికట్టేవరకు మహిళలందరూ ఉద్యమం చేయాలని అవశ్యకత ఏర్పడిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత పిలుపునిచ్చారు. గురువారం రాజుపేట లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో హింసపై మహిళల పోరుయాత్ర జూలై 28 నుండి ఆగస్టు 8 వరకు జరుగుతున్న రాష్ట్ర యాత్రను జయప్రదం చేయాలని, ఆగస్టు 8న జింఖానా గ్రౌండ్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల చులకనా భావంఉంది అని, దానివల్లే స్త్రీలను రెండవ స్థాయి వ్యక్తులుగా, లైంగిక వస్తువులుగా చూపెడుతున్నారనిఆమె అన్నారు. గత కాలంలో మహిళలపై ఆంక్షలు విధించి, అణచివేతకు గురిచేసిన పురుషాధిపత్య సిద్ధాంతాన్ని తిరిగి సమాజంపై మహిళలపై బలవంతంగా రుద్దుతున్నరాన్నారు .మన రాష్ట్రంలో ఇటీవల కాలంలో క్రైమ్ రేటు విపరీతంగా జరిగిందన్నారు. కష్ణా నది తీరంలో యువజంటపై దాడి, గుంటూరులో డెంటల్ విద్యార్థి హత్య, రమ్య హత్య, విశాఖలో వరలక్ష్మి హత్య ఈ కాలంలో సంచలనం కలిగించాయి.2020 కంటే 2021లో మహిళలపై నేరాలు 20 శాతం పెరిగాయని (14603ు17736) గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. నిర్భయ దిశ కేవలం ప్రచారానికే పరిమితం అయ్యాయని, మద్యం మత్తు మందులు ప్రధానంగా ఈ నేరాలు పెరగటానికి ఒక కారణం అని అనేక సర్వేలు తెలుపుతున్నప్పటికీ వాడిని అరికట్టే చర్యలు ప్రభుత్వం చేపట్టలేదన్నారు. మహిళల సమస్యలు పరిష్కారం కోసం, హక్కుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మహిళలపై పెట్టే నిమిషాలు వ్యతిరేకిస్తూ ఆగస్టు 8న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా సంఘం కమిటీ సభ్యురాలు బూర భవాని, పేటేటి. స్రవంతి, తాడంకి. స్వర్ణలత, పేటేటి ఎస్తేరమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పెనమలూరు : ఈనెల 8న విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. పెనమలూరు మండలం యలమల కుదురులో గల కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఐద్వా నేతలు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. మణిపూర్ ఘటనలకు నిరసనగా గురువారం పమిడిముక్కల మండలంలో పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి ర్యాలీ అనంతరం తహసీల్దార్ రాజ్యలక్ష్మి వినతి పత్రం అందజేశారు.పమిడిముక్కల మండల పాస్టర్ యుసిఎఫ్ నాయకులు కే కపారావు పమిడిముక్కల సివిఎం పాస్టర్ మాసులమన, కష్ణాపురం పాస్టర్ యేసుపాదం, కొండవీటి ఏసు బాబు, పాస్టర్ కే ప్రసాద్, ముళ్ళపూడి ఎం తిమోతి పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వర స్వామిని దర్శించుకున్న రైల్వే ప్రిన్సిపల్ డైరెక్టర్

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకాకుళేశ్వర స్వామి వారిని సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ఆడిట్ ప్రిన్సిపల్ డైరెక్టర్ సుహాసిని ఎస్.గోట్మేర్ (ఐఏ అండ్ ఏఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన సుహాసిని ఎస్. గోట్మేర్ కి ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

నేడు యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జరిగిన ఉపాధ్యాయుల బదిలీల లో బదిలీ అయిన మరియుపదోన్నతులల పొందిన వారికి తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి కనకారావు,జె.లెనిన్ బాబు లు తెలిపారు.ఉపాధ్యాయులందరూ ఈ నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యం : కొనకళ్ల

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు పేర్కొన్నారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా బందరు మండలం పోతెపల్లిలో మహిళలతో ఇంటింటికి పర్యటించి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుండి 59 సం లు ఉన్న మహిళలకు ప్రతీ నెల 15 వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న ప్రతీ ఒక్కరికి 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ఉచితంగా యేటా 3 గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, మచిలీపట్నం టౌన్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు నెలిగిలి వసంతకుమారి, 19 వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, 16వ డివిజన్ కార్పొరేటర్ మరకాని సమతా కీర్తి, మోదుగుమూడి పద్మ , లతిఫున్నిసా, మోదుగుమూడి దుర్గ, పాలమాని రాధా, భూపతి త్రిపుర, మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జి లు తలారి సోమశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రావి లివెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని లికూరాడలి గ్రామంలో మహాశక్తి కార్యక్రమం లో భాగంగా టీడీపీ మినీ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షరాలు తూము పద్మజ, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి టీడీపీ అంగన్వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలు కొల్లి రమ్య, గుడివాడ టౌన్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి,, మరీదు నాగలక్ష్మి,వేమూరి సుజాత, బొర్రా శాంతి, యలమంచిలి సుష్మ, కాటూరి గంగభవాని, నిమ్మగడ్డ శశికళ, మదలా సునీత, రోజా పాల్గొన్నారు..

గుడ్లవల్లేరులో...

ఎపిఎన్‌జివో రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆగస్టు 21 22వ తేదీల్లో జరిగే ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక లను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఉల్లి కష్ణ కార్యదర్శి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుల బండ్రెడ్డి రాజేంద్ర ఆధ్వర్యంలో బుధవారం అవనిగడ్డ లోని దివి యూనిట్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉల్లి కష్ణ మాట్లాడుతూ 21వ యాంజీవో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు. దీనికిగాను అవనిగడ్డ దివి యూనిట్ నుండి వందల సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి తమ యొక్క బలాన్ని చాట వలసిందిగా కోరారు. ప్రధానంగా కాంట్రాక్టు ఉద్యోగస్తుల గ్రామపద్దీకరణ, పొరుగు సేవల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం గురించి రాష్ట్ర కౌన్సిల్ యందు తీర్మానాలు చేస్తామని చెప్పారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర మాట్లాడుతూ ఉద్యోగ పెన్షనర్ల కాంట్రాక్టు మరియు సేవల సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి తమ వంతు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీ యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్, కార్యదర్శి డి పద్మ, కోశాధికారి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ వింగ్స్ సెక్రెటరీ ఆర్ పాల అనురాధ, తోట నాగమణి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

కొడాలిలో పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో గ్రామంలో ప్రజలకు ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. కొడాలి గ్రామంలోని ప్రధాన రహదారుల తోపాటు పలు కాలనీల్లో పంచాయతీ సిబ్బందిచే బ్లీచింగ్ చల్లించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు. పంచాయతీ సర్పంచ్ చలపాటి రాణి, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.వి. ఎస్. నాగమణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

సిబ్బందికి గ్లౌజులు, మాస్కులు అందజేస్తున్న ఏబిసిడబ్ల్యుఓ దివ్య

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని వెనుకబడిన తరగతుల వసతి గహాల నిర్వహణలో సంబంధిత అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆ శాఖ అసిస్టెంట్ వెనకబడిన తరగతుల వసతి గృహాల అధికారి ఏ దివ్య హెచ్చరించారు. గురువారం అవనిగడ్డ ఎన్జీవో హెూం లో జీవో ఎంఎస్ నెంబర్ 46 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహాల అధికారులకు సిబ్బందికి పరిసూచనలు చేశారు. వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలని వండిన పదార్థాలపై ప్రతిపాత్ర పైన మూతలు ఉంచాలని, అదేవిధంగా విద్యార్థులు కూడా పరిశుభ్రత పాటించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా చూడాలని సూచించారు. వసతి గహాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించేటప్పుడు వడ్డెను చేసేవారు తప్పకుండా హెడ్ క్యాప్ ధరించాలని అదేవిధంగా చేతికి గ్లౌజులు వాడాలని తెలిపారు. చదువు విషయంలో వసతిగహాల అధికారులు పిల్లలను మోటివేట్ చేయాలని సూచించారు. పిల్లలు తాగేందుకు పరిశుభ్రమైన నీటిని అందించాలని తెలిపారు. ఈ సమా వేశంలో అవనిగడ్డ డివిజన్ పరిధిలోని వసతి గృహాల అధికా రులు సిరి శెట్టి సురేష్, పి నాగమణి, దుర్గారాణి, జహీర్ ఉన్నిసా, వర్నా బాయ్, ఏ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం సెంట్రల్, వెస్ట్ నియోజకవర్గాల బూత్ స్థాయి అధికారులకు (బిఎల్‌ఒలు) సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సమాచారం, సమ్మిళిత ఎన్నికల ప్రక్రియను ప్రోత్సహించే దిశగా సర్వే నిర్వహించాలని కోరారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పౌరుల భాగస్వామ్యం పెంపు, సమర్థవంతమైన ఎన్నికల ప్రక్రియను నిర్ధారించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో బిఎల్‌ఒలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో ఇంటింటికీ అవగాహన ప్రచారాలు, నివాసితుల నుండి విలువైన అభిప్రాయాన్ని పొందడం, కొత్త రిజిస్ట్రేషన్ల కోసం ఫారాలను పూరించడానికి అర్హులైన ఓటర్లకు మార్గనిర్దేశం చేయడం వంటివి ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మరణించిన ఓటర్ల నమోదు, వలస వచ్చిన వారి గురించి తొలగింపులను నిర్వహించే ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలి

ప్రజాశక్తి - విజయవాడ : బెంజిసర్కిల్ వద్ద రోడ్డు విస్తరణలో తొలగించిన కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని పలువురు ప్రముఖులు కోరారు. వ్యవసాయ, పాడిపరిశ్రమ శాఖ మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం 123వ జయంతి కార్యక్రమం గురువారం

రాఘవయ్యపార్కు సమీపంలోని ఠాగూర్ గ్రంథాలయంలో జరిగింది. ఈసందర్భంగా కాకాని చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకాని ఆశయ సాధన సమితి (కెఎఎస్‌ఎస్) అధ్యక్షుడు డాక్టర్ తరుణ్ కాకాని ఠాగూర్ గ్రంథాలయానికి వాటర్ కూలర్ పరికరాలను, కంప్యూటర్, సైన్ బోర్డులను అందజేశారు. దీనిని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ జి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వి.రవి కుమార్, సర్వోదయ ట్రస్టు, స్వాతంత్ర్య సమర యోధుల సహాయ కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, కెఎఎస్-ఎస్ కార్యదర్శి గుమ్మడి రామకృష్ణ, హైకోర్టు న్యాయవాది తోపాటు గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది జి.ఉమారాణి, వై.ధనలక్ష్మి, డి.రమేష్, కె.రాంబాబు, కుమార్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, STANLEY SAMSON PIDAKALA Resident of Door No.39-2-22, Vishnu Vardhana Rao Street, GF-B, Aparajitha Apartments, Labbipet, Venkateswarapuram, Vijayawada, NTR Dist-520010. My Mother's name has been wrongly mentioned in my passport No.L4107073 as **KATHERINE PIDAKALA** but her correct name is **KATHLEEN HOPKINS** for all practical purposes.

టేక్ హోమ్ రేషన్ ప్రారంభం

కిట్లు పంపిణీ చేస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : 46వ డివిజన్ పుచ్చలపల్లి లీలా సుందరయ్య పాఠశాల కలరా హాస్పిటల్ సమీపంలోని భీమన్నవారి పేట -2 అంగన్వాడీ సెంటరులో గురువారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మహిళా, శిశు అభివద్ధి అధికారి నాగమణి, సూపర్‌వైజర్ ప్రశాంత ఆధ్యర్యంలో టేక్ హోమ్ రేషన్‌ను ప్రారంభించారు. ఆ ప్రాంతంలోని గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇంటికి ఇచ్చే సరుకులను మీరే ఉపయోగించుకొని ఆరోగ్యవంతమైన శిశువుతో ఉండాలని సూచించారు. గర్భవతులు, బాలింతలకు బియ్యం, పప్పు, నూనె, గ్రుడ్లు, పాలు, వైఎస్ఆర్ కిట్లు పంపిణీ చేశారు. పిల్లలకు గుడ్లు, పాలు, బాలామతం ఇచ్చారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులకు మేయర్ శ్రీమంతాలు జరిపారు.

'మేల్కొండి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నీరు, గాలి, ఆహారం మాత్రమే కాకుండా మానవ మెదళ్లు కూడా కలుషితం అవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ తక్షణమే మేల్కోవాలని పలువురు వక్తలు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కషిలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ టివి.సుబ్బయ్య రచించిన 'మేల్కొండి' పుస్తకావిష్కరణ సభ గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగింది. లయన్స్ జిల్లా ఉపాధ్యక్షులు వివిపిఎస్.ఆంజనేయులు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. విశాలాంధ్ర సహ సంపాదకులు (ఎక్జిక్యూటివ్ ఎడిటర్) కూన అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత టివి సుబ్బయ్య, ఎఎన్‌యు ఆచార్యులు రెహమాన్, ఎపియుడబ్ల్యుజె కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, వసంత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ ఎస్‌కె.బాబు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అరసం నాయకులు పరుచూరి అజయ్ కుమార్, మోతుకూరి అరుణకుమార్, మోదుమూడి మురళి, సీనియర్ జర్నలిస్టులు జి.రామారావు, బండారు రాధాకష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు బిల్లుల్లోనూ విద్యుత్ బాదుడు

భారం రూ.630 కోట్లు కాగా, నాలుగు నెలల సర్దుబాటు భారం రూ.1700 కోట్లుగా ఉందన్నారు. ఆగస్టులో యూనిట్‌కు రూ.1.23పై సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీల భారం మోపారని తెలిపారు. చిన్న, మధ్యతరహా వ్యాపారులు, చివరకు దేవాలయాలపైనా విద్యుత్ భారం మోపారని తెలిపారు. క్షౌరశాలలు, వత్తిదారులకు విద్యుత్ రాయితీలు అందలేదదన్నారు. 2014- 19 మధ్య వినియోగించుకున్న విద్యుత్తుకు యూనిట్‌కు 20 పైసల చొప్పున 13 నెలలుగా ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ఇవి ఇంకా 23 నెలలపాటు కొనసాగుతాయన్నారు. 36 నెలల్లో ఈ భారం రూ.3 వేల కోట్ల వరకూ ఉంటుందన్నారు. 2021-22 సంవత్సరానికి చెందిన సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) జూలై నుండి యూనిట్‌కు 63 పైసల చొప్పున ఆగస్టు బిల్లుల్లో వేశారని, 12 నెలల్లో ఈ భారం రూ.3083 కోట్ల వరకూ ఉంటుందని పేర్కొన్నారు. 2023 జూన్లో చెల్లించిన విద్యుత్‌కు అదనంగా మరో 40 పైసల వరకు సర్దుబాటు భారం ఆగస్టు బిల్లులో వేశారని తెలిపారు. ఇది ప్రతి నెలా కొనసాగుతుందన్నారు. నెలకు సగటున 650 కోట్ల యూనిట్ల విద్యుత్ వినియోగంపై ఏప్రిల్, మే, జూన్‌లలో నెలకు రూ.357 కోట్ల చొప్పున రూ.1071 కోట్లు, జూలైలో రూ.629 కోట్లు...వెరసి రూ.1700 కోట్ల మేర సర్దుబాటు ఛార్జీల భారం మోపారని విమర్శించారు. 2023 -24 సంవత్సరాంతంలో మళ్లీ అదనంగా ట్రూ అప్ చార్జీల భారం వేసే ప్రమాదం ఉందన్నారు. ఇవే కాకుండా ఫిక్స్‌డ్ ఛార్జీలు, కన్స్యూమర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్ ఛార్జీలు...ఇలా పలు రూపాల్లో అదనంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.

సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలి

ఉదయం 6 నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 12.30 నుండి 1 గంట వరకు, సాయంత్రం 5 నుండి 9 గంటల వరకు వసతి గృహాల్లో ఉండాలన్నారు. ఈసమావేశంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి ఎం.విజయభారతి, గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, డింహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ II Addl సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S 62/2023

ఎన్.శ్రీధర్ .....వాది

And

హరిణి గార్మెంట్స్ అండ్ మరియొకరు ...ప్రతివాదులు

1.హరిణి గార్మెంట్స్ Rep.by prop C.కంధన్

2.C.కంధన్ S/o చంద్రన్

5/1137/5A, గంగానగర్, పోయాలంపాలయం PN రోడ్డు, తొట్టిపాలయాలం, తిరుపూరు, తమిళనాడు-641603

పై నెంబరు దావా 1,2 ప్రతివాదుల హాజరు నిమిత్తము 21-08-2023కు వాయిదా అయివున్నది. కాన వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షములో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)

ఇట్లు

V.Lakshmi Narayana,
Advocate,
Suryaraopet,
Vijayawada,

ప్రకటన

నా క్లయింటు గన్నవరం మండలం, గన్నవరం గ్రామ కాపురస్తులు డిల్లీ నాగేశ్వరరావు గారి భార్య శ్రీమతి డిల్లీ సీత నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు 18-01-2023 తేదిన కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ కాపురస్తుడు డిల్లీ రాఘవులు గారి కుమార్డు డిల్లీ కోటేశ్వరరావు గారి వద్ద ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూమిని ఎకరా ఒక్కంటికి రు.22,00,000/-(ఇరువదిరెండు లక్షలు చొప్పున) రెండు ఎకరాలు రు.44,00,000/-(నలుబదినాలుగు లక్షల రూపాయాలు) క్రయం పొంది విక్రయ అగ్రిమెంటు చేసుకొని యున్నారు. అగ్రిమెంటు కాలమందు నా క్లయింటు రు 35,00,000/-(ముప్పదిఐదు లక్షల రూపాయలు) అడ్వాన్స్‌గా ఇచ్చి మిగిలిన రు 9,00,000/- (తొమ్మిది లక్షలు రూపాయలు) అగ్రిమెంట్ తేది నుండి 45 రోజులలో చెల్లించి రిజిష్టరు దస్తావేజు పొందులాగున అంగీకరించి విక్రయ అగ్రిమెంట్ వ్రాయించుకొని యున్నారు. దరిమిలా నా క్లయింటు 9,00,000/- లక్షలు సిద్ధంచేసుకొని రిజిష్టరు దస్తావేజు వ్రాయమని సదరు డిల్లీ కోటేశ్వరరావు గారిని కోరినప్పటికి ఆయన రిజిష్టరు దస్తావేజు వ్రాయకుండ సదరు భూమిని వేరే వారికి విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియవచ్చినది. ఆ విధంగా ఎవరైన కొనుగోలు చేసిన యెడల అట్టి క్రయం చెల్లదు, లేక ఎటువంటి విక్రయ దస్తావేజులు సృష్టించిన నా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్థిషెడ్యూల్:

కృష్ణజిల్లా, ఉంగుటూరు మండలం, పొణుకుమాడు గ్రామంలోని రీ.సర్వే నెం.164/2 లో 0.99 సెంట్లు, రీ సర్వేనంబరు 165/1సి లో య 1.01 సెంట్లు వెరశి ఏకఖండంగా య 2.00 లు శేరి పల్లం భూమికి హద్దులు

తూర్పు: కొల్లిపర రత్నకుమారి మరియు దాసరి రామచంద్రరావు గారి భూమి

దక్షిణం: పంటకాలువ

పడమర: సూరపనేని రామమోహనరావు గారి భూమి, సూరపనేని కృష్ణ ప్రసాద్ భూమి

ఉత్తరం: దాసరి రామచంద్రరావు గారి భూమి

గన్నవరం

02-08-2023

అనుమోలు వెంకటేశ్వరరావు,
అడ్వకేట్,
గన్నవరం, కృష్ణాజిల్లా,
సెల్:9441274388

HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI

MACMA No. 1069 of 2013

Between:

National Insurance Company Ltd., Rep.by its Divisional Manager, Divisional Office, Ali Baig Street, Governorpet, Vijayawada - - 520 002 ...Appellant

AND

Sri.Kona Chandra Kiran and others ... Respondents

To

Sri.Shaik.Mastan Basha S/o. Sri.Meera Owner of Auto No.AP-16 TT 1154, age 45 years, R/o D.No.1-2-4/21, Kummara palem, Vidhyadharapuram, Vijayawada - 520 012. ... Respondents No.3

Please take notice that the Appellant has filed the above appeal before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi against you and others challenging the order dated 18.07.2012 in MVOP No.64 of 2005 on the file of the Chairman, Motor Vehicles Accidents Claim Tribunal-Cum- V Additional District Judge, Vijayawada and the said appeal is posted to 17.08.2023 for your appearance before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi at 10.30 A.M. personally or through your counsel failing which, the matter will be decided as per law.

(BY ORDER OF THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI)

Sd/- A.JAYANTHI
G.SATYA PRASAD Advocates
 # A-505, 'ELITE LX Apartments' Block-A, D.No.52-3-2A/4 Road No.3, NTR Colony Behind St. John's School, Gunadala, VIJAYAWADA-520 008
Cell : 99496 35252, 98661 91261
Email: ajayanthi505@gmail.com

IN THE COURT OF HON□BLE HIGH COURT OF ANDHRA PRADESH, AMARAVATHI

Appeal Suit No. 637 of 2017

Between:

కారిచెర్ల వెంకటేశ్వర రావు ...అప్పిలెంట్

అండ్

కోనేరు విజయలక్ష్మి, భర్త సురేష్, వయస్సు 67 సం॥ ప్రియ కంపెనీ వద్ద, పోరంకి గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా. ...రెస్పాండెంట్

పై అప్పిల్‌సూట్ నందు రెస్పాండెంట్ అయిన కోనేరు విజయలక్ష్మి భర్త సురేష్ గారి హాజరు నిమిత్తము కోర్టు వారు ది.04-09-2023 తేదికి వాయిదా యిచ్చినారు. కావున రెస్పాండెంట్ అయిన మీరు ది.04-09-2023 తేది ఉదయం గం॥ 10-00 కల్లా కోర్టు వారి ముందు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ వాదన వినిపించగలరు. లేనిచో కోర్టువారు మీకు పరోక్షముగా తీర్పు యివ్వగలరు.

కోర్టు వారి అనుమతితో

వాయిదా:04-09-2023

అమరావతి,

ది.01-08-2023

కొణతం చంద్రశేఖర రావు,
అప్పిలెంట్ తరుపు న్యాయవాది,
బాబురావు స్ట్రీట్, కృష్ణలంక,
విజయవాడ-13,
సెల్:9440581994

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.1794/2022

Between:

Dodla Mahendra, S/o Venkata Ramaiah, aged about 53 years, D.No.23-39-30, A.S.Raju Street, Mutyalampadu, Vijayawada-520008, N.T.R Dist. ...Petitioner/Plaintiff

And

D1. Gottumukkala Anitha, W/o Siva Anjaneya Raju, Aged about 45 years, D.No.23-33-2, Gudluri Vari Street, Mutyalampadu, Vijayawada-520008.

D2. Gottumukkala Hithendra Varma, S/o Siva Anjaneya Raju, Aged about 21 years, D.No.23-33-2, Gudluri Vari Street, Mutyalampadu, Vijayawada-520008.

D3. Gottumukkala Vijayendra Varma, S/o Siva Anjaneya Raju, Aged about 17 years, being minor represented by D1 ...Respondents/Defendants No.1 to 3

Please take notice of summon that above matter is posted to 22-08-2023 at 10-30 A.M before the Hon□ble Court either by person or through an advocate to submit the answer on the claim of palintiff. if you are fail to the appear in above matter would be decided in your absence as per law.

Hearing date:22-08-2023

By the order of Court

Vijayawada,

Dt:01-08-2023

For Paladugu Krishna Mohan,
Advocate for petitioner/plaintiff,

In The Court of The II Addl Senior Civil Judge: Vijayawada

I.P.No. 27 of 2020

Between:-

1.Pallapothu Anjaneyulu

2.Pallapothu Manju ...Prtitioners

And

M/s Srilakshmi Silk House., and 30 others ...Respondents

To,

R21: Pothina Satyanarayana, Door No. 11-25-325, Ground Floor, Samarangam Chowk, Main Bazar, Vijayawada-520001.

R22: Smt Kesana Naga Lakshmi, W/o Amar Kumar, Door No.41-28/7-61, Ranigari Thota, M.G.Road, Vijayawada-10.

R24: Tamma Jagga Reddy, S/o Rami Redyy, Plot No.34, Phase-2, Brundavan Colony, A.S.Rao Nagar, Secunderabad, T.S.

R25: Reddy Venkata Krishna Rao, S/o Seetharamaiah, Door No.1-1-309/2/1A, Aditya Nagar, Kapra, Secunderabad, T.S.

R29: Gangi Babulal, S/o Anjaneyulu, Door No.12-119/3, Brahmarambapuram, Krishnalanka, Vijayawada-13.

పై నెంబరు Petition ను Petitioners తమను Insolvents గా Declare చేయమని దాఖలు చేయగా పై తెల్పిన Respondents యొక్క Appearance నిమిత్తము ది.28-08-2023నకు వాయిదా అయివున్నది. కావున పై తెల్పిన Respondents పై Court వారి ఎదుట ది.28-08-2023న ఉదయం గం॥10-30ని॥లకు స్వయముగా కాని, Advocate ద్వారా కాని హాజరై తమకు గల ఆక్షేపణలు పై కోర్టు వారికి తెలుపగలరు. లేనిచో పై నెంబరు Petition ను మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By Court Order)

Vijayawada,

Dt:31-07-2023

శరత్‌చంద్ర రావూరి,
న్యాయవాది,
సూర్యారావుపేట,
విజయవాడ-520002,

IN THE COURT OF XI ADDL. DISTRICT JUDGE: GUDIVADA

A.S.No. 20 of 2022

Between:

వాకా రత్నకుమారి ...అప్పిలెంట్

అండ్

పాటిబండ్ల ఉషారాణి, భర్త రామకోటేశ్వరరావు, 57సం॥, హిందూ, మర్లపాలెం, గన్నవరం గ్రామము అండ్ మండలం, కృష్ణాజిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్ అయిన పాటిబండ్ల ఉషారాణి గారి కోర్టువారి హాజరు నిమిత్తము పైన తెలియజేసిన కోర్టు వారి ముందు ది.29-09-2023 ఉదయం గం॥ 10-30 ని॥ కల్లా స్వయంగా గాని లేక మీ తరుపున న్యాయవాది గాని హాజరై మీ వాదన వినిపించగలరు. లేనిచో కోర్టువారు మీకు పరోక్షముగా తీర్పు యివ్వగలరు.

కోర్టు వారి అనుమతితో

వాయిదా:29-09-2023

విజయవాడ,

ది.26-07-2023

కొణతం చంద్రశేఖర రావు,
అప్పిలెంట్ తరుపు న్యాయవాది,
బాబురావు స్ట్రీట్, కృష్ణలంక,
విజయవాడ-13,
సెల్:9440581994

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

IA.No.1848/2022 in O.S.No.1794/2022

Between:

Dodla Mahendra, S/o Venkata Ramaiah, aged about 53 years, D.No.23-39-30, A.S.Raju Street, Mutyalampadu, Vijayawada-520008, N.T.R Dist. ...Petitioner/Plaintiff

And

D1. Gottumukkala Anitha, W/o Siva Anjaneya Raju, Aged about 45 years, D.No.23-33-2, Gudluri Vari Street, Mutyalampadu, Vijayawada-520008.

D2. Gottumukkala Hithendra Varma, S/o Siva Anjaneya Raju, Aged about 21 years, D.No.23-33-2, Gudluri Vari Street, Mutyalampadu, Vijayawada-520008.

D3. Gottumukkala Vijayendra Varma, S/o Siva Anjaneya Raju, Aged about 17 years, Being minor represented by D1 ...Respondents/Defendants No.1 to 3

Please take notice of summon that above matter is posted to 22-08-2023 at 10-30 A.M before the Hon□ble Court either by person or through an advocate to submit the answer on the claim of palintiff. if you are fail to the appear in above matter would be decided in your absence as per law.

Hearing date:22-08-2023

By the order of Court

Vijayawada,

Dt:01-08-2023

For Paladugu Krishna Mohan,
Advocate for petitioner/plaintiff,

ఏప్రిల్‌లో అక్విడెక్ట్ పనులు పూర్తి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ అక్విడెక్ట్ మరమత్తు పనులు సాగునీటి సరఫరాకు అనువు గా ఏప్రిల్ నెలలోనే పూర్తి చేయించినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల టిడిపి నాయకులు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కష్టానదికి వరద వచ్చిన సందర్భంలో అక్విడెక్టును సందర్శించి ఏమి పనులు జరగనట్లు ఆరోపించడమే కాక 25వ తేదీ లోపు అక్విడెక్టు పనులు పూర్తి చేయకుంటే 25వ తేదీన నియోజకవర్గ రైతులతో కలిసి సత్యాగ్రహ దీక్ష చేపడతానని హెచ్చరించడం బాధ్యతారాహిత్యం అన్నారు. కేవలం అక్విడెక్ట్ పై రైలింగ్స్ మాత్రమే ఏర్పాటు చేయవలసి ఉందని అన్నారు. అదేవిధంగా తనకు వ్యవసాయం తెలియదని ఆయనకు మాత్రమే వ్యవసాయం తెలిసినట్లు మాట్లాడటం సిగ్గుచేటైన విషయమని చెప్పారు. తాను చిన్ననాటి నుండి వ్యవసాయ పనులు

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ రమేష్‌బాబు

చేశానని తనకు 30 ఎకరాల భూమి ఉన్నంతన తానే స్వయంగా వ్యవసాయ పనులు ఇప్పటికీ చూసు కుంటున్నానని చెప్పారు. ఏమాత్రం వ్యవసాయంతో సంబంధంలేని బుద్ధ ప్రసాద్ గురించి నీటి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని రమేష్ బాబు ఎద్దేవా చేశారు. వైఎస్ కుటుంబం అధికా రంలోకి వస్తే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని అదే చంద్రబాబు అధికారంలోకి వస్తే పంటలు ఎండిపోవడం నీరు ఉండకపోవడం లాంటి సమస్యలు రైతులు ఎదుర్కొంటారని ఎమ్మెల్యే తెలిపారు.

జగనన్న సురక్షతో లబ్ధిపొందిన ప్రజలు

నెలరోజుల పాటు నిర్వహించిన సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు మరింత మేలు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 45 లక్షల మందిని కలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా 90 లక్షల 35 వేల మందికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. నియోజక వర్గంలో 35,581 మందికి సర్టిఫికెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పెట్రోస్పింగ్ డైరెక్టర్ మద్ది చిన్న కన్నా రామ్మోహనరావు, మాజీ ఉప సర్పంచ్ గాజుల జై, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెల పరిష్కారం కొరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నా లకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పోలి నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కష్ణాజిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక లో నిర్వహించే ధర్నాకు జిల్లాలో ఉన్న 25 మండలాల నుండి 497 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరూ కూడా కదలి రావాలని పిలుపునిచ్చారు.

జ్యోతికకు పలువురు అభినందన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం గోగినేనిపాలెం శ్రీ ఎన్.జి.రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పెనుమత్స జ్యోతికకుమారి ఏపీఆర్జేసీ ఎంట్రన్స్ లో మంచి ర్యాంక్ పొంది, నిమ్మకూరులోని రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది జ్యోతికకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. జ్యోతిక తండ్రి పెనుమత్స సురేష్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులందరి కృషి వల్లనే తన కుమార్తె ఈ విజయాన్ని సాధించగలిగిందన్నారు.

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం లోని 6 మండలాల్లో కొత్తగా పెన్షన్ కొరకు అర్జీలు పెట్టుకున్న వారికి ఆగస్టు నెల వచ్చినప్పటికీ పెన్షన్ ఇవ్వకపోవడం ఏమిటని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని, నూతనంగా ఇంటి కొరకు గాని పెన్షన్ వరకు గాని దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో మంజూరు చేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆరు నెలల కాలం గడిచిన జనవరి నెలలో దరఖాస్తు పెట్టుకున్న వారికి ఇప్పటివరకు ఇంళ్ల స్థలాలు గాని పెన్షన్లు గానీ మంజూరు చేయకపోవడం బాధాకరం అన్నారు. అందువల్ల ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి అరకులైన వారికి నూతన గహాలకు పెన్షన్లకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు రాయపూడి తెలిపారు.

ముంపు నుంచి ఉపశమనం

ప్రజాశక్తి - గుడివాడ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సహకారంతో 300 ఎకరాలు ఆయకట్టుకు ముంపు నుంచి ఉపశమనం కలిగినట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుడివాడ రూరల్ మండలం శేరీవేల్పూరు, సిద్ధాంతం గ్రామాలలో పంట పొలాలు నీట మునిగాయి. వెనిగండ్ల రాముని రైతులు ప్రొక్లైన్ ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే స్పందించిన ఆయన ప్రొక్లైన్ ఏర్పాటుచేసి పూడికతీత పనులకు సహకరించారు. గడిచిన నాలుగేళ్లగా మొరికబోధి మరమత్తులకు నోచుకోలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. వెనిగండ్ల రాము పూడిక తీయించిన కారణంగా 300 ఎకరాల ఆయకట్టు ముంపు నుంచి ఉపశమనం పొందిందని అన్నారు.

లేగ దూడల అందాల పోటీలు

ప్రజాశక్తి-గూడూరు : పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం కంచకోడూరు గ్రామములో గురువారం లేగ దూడల అందాల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలను గూడూరు జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్ రంగబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దివాకర్, గన్నవరం ఏపీ ఎల్ డి ఎ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసు, మచిలీపట్టణం డీడీ రమణయ్య, పెడన ఏ డి బాబురావు, గూడూరు మండల పశువైద్యాధికారి బి.విజయకుమార్, గూడూరు మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పర్లం పెదబాబు, సర్పంచ్ కోళ్ళ హనుమంతరావు, ఆర్ బి కె ఛైర్మన్ కోళ్ళ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు. పోటీలలో గ్రామంలోని 36 లేగదూడలు పాల్గొనగా విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.

వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవనాల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంకలో అసంపూర్తిగా మిగిలిపోయిన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవనాలను రాష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అక్రమ దందాలపై ఉన్న శ్రద్ధ క్రీడలు పర్యాటక అభివృద్ధిపై లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 70 శాతం పూర్తయిన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవనాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా శిక్షణ పొందిన క్రీడాకారులు నేడు జాతీయస్థాయిలో సత్తా చాటుతున్న ప్రభుత్వం క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. నిజమైన క్రీడలను పక్కనపెట్టి క్యాసినో పేకాటని రాష్ట్ర క్రీడలుగా తయారుచేశారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఎద్దేవా చేశారు. తాము రూ మూడు కోట్ల గేయంతో క్రీడా శాఖ నుంచి సాంక్షన్ చేయించి 90 శాతం భవనాల పనులు పూర్తి చేయిస్తే కేవలం 10 శాతం పనులను పూర్తి చేయకపోవడం వలన నీరు ఉపయోగం గా పడి ఉన్నాయన్నారు. అందువల్ల క్రీడలను అభివృద్ధి చేసేందుకు ఈ భవనాలను పూర్తిచేసి జల క్రీడలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. వీరి వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాజీ ఏఎంసి అధ్యక్షులు మండవ బాలవర్ధిరావు తలశిల స్వర్ణలత గ్రామ ఉపసర్పంచ్ నాని తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి కోరుతూ కరపత్రాల పంపిణీ

ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడ : మణిపూర్ మారణకాండను నివారించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు అన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణలంక 22వ డివిజన్‌లో గురువారం కరపత్రాలను పంపిణీ చేస్తూ పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ...మణిపూర్‌లో మెయితీ, కుకీ రెండు తెగల మధ్య విద్వేషాలు రగిల్చి, ఆ రాష్ట్రంలో మతచిచ్చు రేపి, దానిని నివారించడంలో కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేష్టలుడికి చూస్తుందని అన్నారు. మూడు మాసాల నాడు ఆ రాష్ట్రంలో ఘర్షణలు ప్రారంభమై ఇద్దరు మహిళలను వివస్త్రను చేసి, ఊరేగించి, అత్యాచారం చేసినా కేంద్రంలోనిమోడీ ప్రభుత్వానకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ధ్వజమెత్తారు. చివరకు సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించి, జోక్యంచేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికయినా మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ రాష్ట్ర సిఎంను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజ్జి గురుమూర్తి, తాత సాంబయ్య, కష్ణ, కాయల లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, కొండ, వి అప్పారావు, పి శ్రీనివాసరావు కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లింగన్నకోడును పూర్తిస్థాయిలో బాగు చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : లింగన్న కోడును పూర్తిస్థాయిలో బాగు చేయకుండా తూతు మంత్రంగా పనులు చేయడంపై కోడూరు మండల జనసేన పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గురువారం కోడూరు మండల జనసేన పార్టీ నేతలు నరసింహపురం, విశ్వనాథపల్లి వెళ్లే లింగన్న కోడ్ డ్రైనేజీలో గడ్డిని తీయకుండా పనులు చేయడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో చేయాల్సిన పనులను వర్షాకాలంలో చేయడం వల్ల పూర్తిస్థాయిలో మరమ్మత్తులు జరగవు అని ఇది కేవల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం, తప్ప మరొకటి లేదని అన్నారు. నరసింహపురం వంతెన వద్ద నుండి పాత వంతెన వరకు దాదాపు 3 కిలో మీటర్ మేర డ్రైనేజీ మధ్యలో ఉన్న కిక్కిసా గడ్డి మీకు కనబడడం లేదని ఆయన అన్నారు. లింగన్నకోడులో ఉన్న మట్టిని తీసి పైన వేస్తున్నారని, డ్రైనేజీ మధ్యలో ఉన్న గడ్డిని మాత్రం తీయలేదని, దీనివల్ల రైతుల కు ఎటువంటి ఉపయోగం లేదని, తక్షణమే ప్రభుత్వం, అధికారులు, స్పందించి డ్రైనేజీ ను పూర్తిస్థాయిలో బాగు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, కోట రాంబాబు, విశ్వనాథపల్లి రామకష్ణ తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని తోట్లవల్లూరు పిహెచ్సి డాక్టర్ మాధవి అన్నారు. గురువారం చాగంటిపాడు సబ్ సెంటర్ పరిధిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి పాల్గొని తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడం వలన కలిగే అనేక లాభాల గురించి, వాటి ఆవశ్యకతను గురించి వివరించారు. ఎం పి హెచ్చి ఓ మాణిక్యం, హెచ్ వి రోహిణి,ఎమ్మెల్ హెచ్ పి ప్రియాంక,ఆరోగ్య కార్యకర్త శైలజ పాల్గొని పిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కలిగే లాభాలను వివరించారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని, వ్యాధి నిరోధక శక్తి పాలల్లో ఉంటుందని, బాలింతలు బిడ్డలకు తల్లిపాలు తాగించాలని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని జోలగుడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ రాణి జడ్పర్ల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పథకాన్ని గురువారం మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామపంచాయతీ శివారులో కప్తానుపాలెం అంగన్వాడి కేంద్రం నందు పెదప్రోలు సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, ఎం ఎల్ హెచ్ పి శిరీష తో కలిసి ప్రారంభించారు. ఈ పౌష్టికాహార కిట్‌లో మూడు కిలోల మేలురకం బియ్యం, కేజీ పప్పు, అర లీటరు వంట నూనె, రెండు కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరాలు, 13 కోడిగుడ్లు, రెండున్నర లీటర్ల పాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.


తోట్లవల్లూరులో...

ప్రజాశక్తి-గుడివాడ : ప్రతి ఒక్కరి శ్రేయసుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కషి ఎనలేనిదని వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. గురువారం స్థానిక స్టేడర్‌పేటలోని ఆరోగ్య కేంద్రంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ కార్యక్రమాన్ని గొర్ల శ్రీను ప్రారంభించి, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలు ఎనలేనివన్నారు. మాజీ కౌన్సిలర్ చింతల భాస్కరరావు, ఐసిడిఎస్ అధికారులు, మహిళా సంఘాల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

శివనాథ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ జన్మదిన వేడుకలు గురువారం బుద్దా వెంకన్న కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమ్మడి వెంకటేశ్వరరావు, కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజ్, గుర్రంకొండ, మొహమ్మద్ ఫతావుల్లా, పేరాబత్తుల రమణ, పత్తి నాగేశ్వరావు, ఈగల సాంబ, పల్లి కిరణ్, పెద్ది శ్రీను, గణపా రాము పాల్గొన్నారు.

రోల్‌బాల్‌లో ఎన్‌టిఆర్ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

విజయవాడ: గత నెల 30న జరిగిన ఐదో రాష్ట్రస్థాయి రోల్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా ట్రోఫీలు కైవసం చేసుకుందని జిల్లా రోల్‌బాల్ సంఘం కార్యదర్శి పి.ప్రసాద్ తెలిపారు. అండర్ 11 బాలికల విభాగంలో విన్నర్ ట్రోఫీ, అండర్ 11 బాలుర విభాగంలో రన్నర్ ట్రోఫీ, అండర్ 17 బాలుర విభాగంలో విన్నర్ ట్రోఫీ, అండ్ 17 బాలికల విభాగంలో రన్నర్ ట్రోఫీలు సొంతం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడా ఎన్టీఆర్ జిల్లా సొంతం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా రోల్‌బాల్ సంఘం అధ్యక్షులు కంతేటి నవీన్, ఉపాధ్యక్షులు ఆర్ఎన్ఎన్ ప్రసాద్, డాక్టర్స్ రమ్య, పవన్ క్రీడాకారులను అభినందించారు.

సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకొని తమ ఆరోగ్యాన్ని, బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. గురువారం 44వ డివిజన్ చెరువు సెంటర్ అంగనవాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా హోమ్ టేక్ రేషన్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 44వ డివిజన్లో ఐదు అంగన్వాడి సెంటర్ల పరిధిలో 83 మందికి సంపూర్ణ పోషణ కిట్లు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు, ఇన్చార్జి సూపర్వైజర్ బి.లక్ష్మి, అంగన్వాడి టీచర్స్ కే.బాజీ, జి.పావని, కే.లక్ష్మి, నాగలక్ష్మి, హెల్త్ సెక్రెటరీ వెంకటరమణ, త్రివేణి, షేక్ రంజాన్‌బి పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న మారుతి ఆల్టో

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మారుతి సుజుకి ఆల్టో కారు అత్యధికంగా 45 లక్షల విక్రయాలు జరిగాయని, వినియోగదారులు ఎంతో మందిని ఆకట్టుకుంటుందని మారుతి సుజుకి మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు. నగరంలోని మారుతి షోరూమ్ నందు ఆయన విలేకరులతో గురువారం మాట్లాడారు. అత్యధికంగా అమ్ముడైన కారుగా ఆటోమొబైల్ పరిశ్రమలో చారిత్రాత్మక మైలురాయిని సాధించినట్లు తెలిపారు. మారుతి సుజుకి ఆల్టో రెండు దశాబ్దాలకుపైగా మార్కెట్‌లో ఆధిపత్యం వహించి ప్రయాణపు ఆనందాన్ని వ్యాప్తి చేస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ పవర్ స్టీరింగ్, ఫ్రంట్ పవర్ విండోస్, ఆటో గేర్ షిఫ్ట్, ఆప్షన్స్‌తో పాటు డ్యూయల్ ఎయిర్ బ్యాగ్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టం, వంటి అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

సివిఆర్ ఫ్లైఓవర్ రోడ్డును బాగు చేయాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ప్రదర్శన చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రమాదకరంగా ఉన్న చనుమోలు వెంకట్రావు (సివిఆర్) ఫ్లై ఓవర్ బ్రిడ్జి రోడ్డును యుద్ధప్రాతిపదికన బాగు చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. సివిఆర్ ఫ్లైఓవర్ రోడ్డును బాగు చేయాలని కోరుతూ సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో సివిఆర్ ఫ్లైఓవర్‌పై గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ గుండా ప్రతిరోజూ వేలాది వాహనాలు తిరుగుతుంటాయని తెలిపారు, బ్రిడ్జిపై రోడ్డు మొత్తం గుంతలు పడి, ఇనుప చువ్వలు బయటపడి ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ఇంత దారుణంగా ఉన్న బ్రిడ్జి రోడ్డును బాగుచేయాలన్న ఉద్దేశం విజయవాడ వెస్ట్, సెంట్రల్, మైలవరం, గన్నవరం ఎమ్మెల్యేలకు లేనట్లు ఉన్నాయన్నారు. రోడ్డు ట్యాక్సులు భారీగా పెంచి వందల కోట్ల రూపాయలు వసూళ్లు చేస్తున్న ప్రభుత్వాలు రోడ్లను బాగు చేయకపోవడం బాధాకరమన్నారు. 50వ డివిజన్ కార్పొరేటర్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలనీ, జక్కంపూడి, అంబాపురం, నైనవరం, షాబాద్, అప్పారావు పేట, అంబాపురం, సింగ్‌నగర్, నున్న, గన్నవరం తదితర ప్రాంతాలకు 50 వేల మంది ప్రజలు నిరంతరం రాకపోకలు సాగించే చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా తయారైందన్నారు. వైసిపి ప్రభుత్వం పన్నులు కట్టించుకునే దానిలో చూపించే శ్రద్ధ రోడ్లు నిర్మించే దానిలో చూపకపోవటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు, నగర నాయకులు కె.సూరిబాబు, పి.రాజు, జి.బాలదుర్గారావు ఎ.శ్రీను. పి రాజేష్, రవి, వీరయ్య, శేషయ్య, సూర్యనారాయణ, పుల్లారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాకాని వెంకటరత్నం సేవలు ఆదర్శం

కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని

కాకాని వెంకటరత్నం విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: సామాన్య రైతు బిడ్డగా జీవితం ప్రారంభించినకాకాని వెంకటరత్నం వివిధ ఉన్నత స్థాయిల్లో తుదిశ్వాస వరకు రైతు సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేశారని, ఆయన సేవలు ఆదర్శణీయమని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కొనియాడారు. గురువారం కాకాని వెంకటరత్నం 123వ జయంతి సందర్భంగా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం వ్యవసాయ, పశుపోషక, పాలసేకరణ శాఖలకు మంత్రిగా పనిచేసారని, ముఖ్యంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి విశేష కషి చేశారని అన్నారు. కష్ణా మిల్క్ యూనియన్ స్థాపనలో ఆయన చూపిన చొరవ, సల్పిన కషి మరువలేనిదన్నారు. సమితి అభివద్ధికి తద్వారా పాడి రైతుల ఆర్థికాభివద్ధికి వీరవల్లి గ్రామంలో నిర్మిస్తున్న నూతన డెయిరీని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం ఆశయాల స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో యూనియన్‌ని మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టి తద్వారా రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కషిచేయాలని అధికారులు, సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చలసాని చక్రపాణి, సమితి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబారుపేటలో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో దళిత వాడల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో వర్షా కాలంలో ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు. గ్రామంలో ఎస్‌సి కాలనీ బావి సెంటరు వద్ద చెత్త వేయడం వల్ల పారిశుధ్యం లోపించి దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలకు అసౌకర్యానికి గురవుతున్నారు. ఎస్‌సి కాలనీలో సుమారు వెయ్యి మందికి పైగా జనాభా ఉన్నారు. మౌళిక సదుపాయాలు లేవు. డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవటంతో మురుగునీరు రోడ్డుపై పారుతుంది. దుర్గంధ వాసనతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షా కాలంలో చెత్తా చెదారం తీయకపోవడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబారుపేట ఎస్‌సి కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై అంబారుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ అడగ్గ తక్షణమే ప్రొక్లెయిన్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగిస్తామని చెప్పారు. డ్రెయినేజీల్లో పూడికలు తీయిస్తున్నామన్నారు.

నాడునేడు బిల్లులు వెంటనే చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

నాడునేడు పనులను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: పాఠశాలలు తెరిచి రెండు నెలలు అవుతున్నా ఇంత వరకు పెండింగ్‌లో ఉన్న నాడునేడు పనులు పూర్తి చేయకుండా, బిల్లులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటం చాలా విచారకరమని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపీనాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్‌లో నాడునేడు పనులను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. అధికారులు వెంటనే స్పందించి నాడునేడు బిల్లులు చెల్లించి బాలికలకు ప్రత్యేకంగా బాత్‌రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మాస్కులు విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకానికి విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని కోరారు. నాడునేడు పనులు పూర్తి కాక విద్యార్థులకు వసతి, తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని తెలిపారు. మినరల్ వాటరు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ అధ్యక్షుడు పి.రవి, వెంకటేష్, కృష్ణ నాయకులు పాల్గొన్నారు.

పశ్చిమలో 85 వేల ధృవీకరణ పత్రాలు పంపిణీ : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగనన్న సురక్ష పేరుతో దేశంలోనే ఎవరూ చేయని విధంగా పేదలకు మేలు చేశామని, భారతదేశ చరిత్రలో ఈ కార్యక్రమం చిరస్థాయిగా నిలిచిపోతుందని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎన్టీఆర్‌జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు పశ్చిమ నియోజకవర్గంలో 85 వేల ఇళ్లకు చేరువై 90 క్యాంపుల ద్వారా 31 వేల సర్టిఫికెట్లు అందించామని చెప్పారు. అర్హత ఉన్న వారికి పథకాలు అందాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందన్నారు.

'జగన్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యం'

ప్రజాశక్తి-భవానీపురం: సీఎం జగనన్నతోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. గురువారం భవానీపురం ఐరన్ యార్డు ప్రాంతంలో మసీదు నిర్మాణం నిమిత్తం అక్కడి వక్ఫ్ బోర్డు స్థలం కేటాయించాలంటూ ముస్లిం ఐక్యవేదిక సభ్యులు జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దీన్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ స్థల విషయంపై అధికారులతో సమీక్ష జరిపి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, నూర్ ఖాన్, షేక్ సలావుద్దీన్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త కార్యక్రమాలకు జీ తెలుగు శ్రీకారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కార్యక్రమాలను అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 6వ తేదీ నుండి ఫ్యామిలీ నెం.1 పేరుతో కొత్త షో ప్రారంభిస్తున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.అనురాగ్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆదివారం మరింత వినోదాన్ని అందించటానికి కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. కుటుంబాల మధ్య బంధాలను తెలియచేసే విధంగా కార్యక్రమం వుంటుందని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఫీలర్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.